క్లుప్తంగా

మెరుగైన బోధన అవసరం



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎంఈవో సుందర్‌రావు

డుంబ్రిగుడ: మండలంలోని పోతంగి పంచాయతీ బల్లుగుడ, గొందిగూడ ప్రాంతాల్లో ఎంపీపీఎస్ పాఠశాలలను ఎంఈవో శెట్టి సుందరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకునేందుకు పాఠశాలల తనిఖీలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు సమయపాలనతో పాటు షేఫియల్ అటెండెన్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మెరుగైన బోధన అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఘనంగా శ్రావణమాసం ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో కొలువైన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, పద్మావతి అమ్మవారి సన్నిధిలో శుక్రవారం నాలుగో వారం శ్రావణ మాసం ప్రత్యేక పూజలు జరిపారు, కుటుంబసమేతంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

రహదారులు జలమయం



కొయ్యూరులో కురుస్తున్న వర్షం

కొయ్యూరు: తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. గురువారం రాత్రి నుంచి వర్షం కురవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. గెడ్డలు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రహదారులు జలమయమయ్యాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో సమీప పొలాలు, అటవీ ప్రాంతాల నుంచి ఇళ్లలోకి పాములు, తేళ్లు వస్తున్నాయని అటవీ ప్రాంత గ్రామస్తులు భయపడుతున్నారు.

విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సునీల్‌కుమార్

చింతపల్లి: ప్రభుత్వం అందిస్తున్నా సబ్సిడీపై రాజ్‌మా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని లోతుగెడ్డ సర్పంచ్ చింతల సునీల్‌కుమార్ అన్నారు. గ్రామ సచివాలయంలో రైతులకు శుక్రవారం విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై అందిస్తున్న ఈ విత్తనాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ శ్రీబాబురావు, వైస్ సర్పంచ్ ప్రసాద్, ఉద్యాన సహాయకులు ఎం.రామలక్ష్మి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ఎంపీపీ ఉషారాణి

అరకులోయ రూరల్: తుపాను ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ ఉషారాణి తెలిపారు. ఆమె శుక్రవారం మాట్లాడుతూ తుపాను ప్రభావం మరింత బలపడే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరికలు జారి చేసిందన్నారు. అందుకు ప్రజలందరూ అప్రమతం కావాలన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలున్నాయని, ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కోరారు.



రాజవొమ్మంగిలో జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఇందుకూరుపేటలో మొక్కలు నాటుతున్న రేంజర్ దుర్గాకుమార్‌బాబు తదితరులు

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

- ఘనంగా వన మహోత్సవం
- వాడవాడలా మొక్కలు నాటే కార్యక్రమం
- కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



అరకులోయలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ ఉషారాణి తదితరులు



కడుగులలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



వై.రామవరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో బాపన్నదొర



గంగవరంలో మొక్కలు నాటుతున్న రేంజర్ కరుణాకర్, జెడ్పీటీసీ బేబిరత్నం తదితరులు



నెల్లిపాకలో మొక్కలు నాటిస్తున్న రేంజర్ మూర్తి, సిబ్బంది



కూనవరంలో రేంజ్ ఆఫీస్ వద్ద మొక్కలు నాటుతున్న ఎంపీపీ పాయం రంగమ్మ

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకంతోనే సాధ్యమవుతుందన్నారు. పెరుగుతున్న కాలుష్యం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కాలుష్యం పెరగడంతో వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ఈ కారణంగా అతివృష్టి, అనావృష్టి సంభవిస్తుందన్నారు. కర్బన్ ఉద్గారాలు పెరగడంతో జీవరాశుల మనుగడ దెబ్బతింటోందన్నారు. విస్తృతంగా మొక్కలు, చెట్లు ఉండడంతో కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

అరకులోయలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఉషారాణి పాల్గొని మొక్కలు నాటారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ హిమగిరి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎంఈవో త్రినాథరావు, వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్ కుమార్, అటవీ శాఖ అధికారులు భాస్కర్‌రావు, ఉదంగి, రామచంద్రరావు, హెచ్ఎం మోహన్‌రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వై.రామవరం: స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈఓపీఆర్‌డీ శివ కుమార్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో రేంజర్ అబ్బాయిదొర ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమం సక్రమంగా జరగలేదని జనసేన నాయకుడు బి.త్రిమూర్తులు చెప్పారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యం లోపించిందని, దీనిపై రేంజర్ అబ్బాయిదొరను వివరణ కోరగా సిబ్బంది లేకపోవడంతో పనులు పూర్తికాలేనట్టు తెలియజేశారన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కూనవరం: స్థానిక అటవీశాఖ కార్యాలయం ఆవరణలో సబ్ డీఎఫ్‌వో కె.వి.ఎస్.రాఘవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ రంగమ్మ మాట్లాడుతూ పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు అన్నారు. డీఎఫ్‌వో రాఘవరావు మాట్లాడుతూ కూనవరం అటవీ రేంజ్ పరిధిలో సుమారు 850 పైగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు.సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ కుమార్, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, ఎఫ్ఆర్వో మోహినీ విజయలక్ష్మి, ఎంఈఓ-2 లక్ష్మయ్య, ఎఫ్ఎస్‌వోలు సాయి వెంకటరమణ, శివప్రసన్న కుమార్, శంకర్‌రెడ్డి, ఎఫ్‌బీవోలు, హెల్పర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాక అటవీ రేంజ్ పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మొక్కల వలన ఉపయోగాలను వివరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం పోటీ నిర్వహించి విజేతలకు రేంజర్ మూర్తి బహుమతులు అందజేశారు. విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రసాద్, పిచుకలపాడు సర్పంచ్ రాంబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగవరం/దేవీపట్నం: మొక్కలు పెంచడం ద్వారా పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించవచ్చని గంగవరం జెడ్పీటీసీ బేబిరత్నం పిలుపునిచ్చారు. గంగవరంలో శుక్రవారం మండలంలోని పోక్సుపేట రేంజర్ ఎం.కరుణాకర్ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, అవగాహన సదస్సులు, ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, మాజీ ఎంపీపీ తీగల ప్రభ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటారు.

ఇందుకూరుపేటలో.. ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేంజర్ దుర్గాకుమార్ బాబు ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సిరసం కృష్ణవేణి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. హెచ్ఎం వి.ముత్యాలరావు, జెఎస్పీ నాయకులు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అటవీక్షేత్రాధికారి అబ్బాయిదొర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు సూర్యకుమారి, అనురాధ, పాపాని భద్రరావు, కృష్ణ, హెచ్ఎం గోపాలకృష్ణ పోలీసు, అటవీశాఖ అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.బాపన్నదొర అధ్యక్షతన మండలంలోని సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని సచివాలయాల సిబ్బందికి అప్పగించిన సేవలు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరు పారదర్శకతతో పని చేసి, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఓడీఎఫ్ సర్వేను వేగవంతం చేయాలని, గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సచివాలయాల్లో గ్రీవెన్స్ నిర్వహించాలని సూచించారు. మండలంలో ప్రగతి నివేదికలు తయారుచేయాలని, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చెక్‌డ్యాముల మరమ్మతు పనుల వివరాలు తెలియజేయాలని, ఆధార్ సర్వే చేస్తు, ఆధార్ సెంటర్ నిర్వహించాలన్నారు. నాడు-నేడు పనుల వివరాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, హౌస్‌టాక్సు ప్యూరిఫికేషన్ వంటి పనులన్ని సకాలంలో సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

గత వారంరోజులుగా నిర్వహించిన పనులపైన, వచ్చిన సమస్యలపైన ఆరా తీశారు. విధులు సక్రమంగా నిర్వహిస్తు, సకాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై సలహాలు సూచనలిచ్చారు. ఈఓపీ ఆర్‌డి డి శివకుమార్, మండల దిగువప్రాంత 11 సచివాలయాల కార్యద ర్శులు, అన్నిశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రతిపాదనలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ వంశీ

రంపచోడవరం: కొండరెడ్డి గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం 23 రకాల సేవలందిస్తుందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని ముసురుమిల్లి ఎంపీటీసీ కుంజం వంశీ తెలిపారు. బోర్నగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన పీఎం జన్‌మన్ కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సభ తీర్మానంతో గ్రామాల అభివృద్ధికి , మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు చేసుకోవాలన్నారు. యువతకు ఉపాధి, మహిళలకు స్వయం ఉపాధి పనులను గుర్తించి తీర్మానం చేయాలన్నారు. ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు మెంబరు రామలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వైద్య శిబిరం



కేజీబీవీలో వైద్య శిబిరంలో పాల్గొన్న జీసీడీవో సూర్యకుమారి

డుంబ్రిగుడ: స్థానిక కేజీబీవీ పాఠశాలలో స్థానిక వైద్య సిబ్బంది శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యధికారి అంబిక రమణి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులుక ప్రస్తుత సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా ఉండేందుకు జ్వరాలు, దగ్గు, జలుబు వంటి వ్యాధుల ప్రబలకుండా ఉండేందుకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల సమయంలో పాఠశాల తనిఖీకి వచ్చిన జిల్లా గరల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిని (జీడీడీవో) కె.సూర్యకుమారి పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు అందిస్తున్న మెనూ, పాఠ్యాంశాలు, బోధన తీరుపై ఆరా తీశారు. సుమారు 120 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థిని ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమన్యం పూర్తి బాధ్యత వహించలన్నారు. ఎంపీహెచ్‌వో శౌరి, హెల్త్ అసిస్టెంట్ శెట్టి.స్వామి, ప్రిన్సిపాల్ భవాని, సిబ్బంది సుజాత, కె.కృష్ణకుమారి పాల్గొన్నారు.

పాఠశాల మంజూరు చేయాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకుడు సూర్యనారాయణ

డుంబ్రిగుడ: మండలంలోని కొర్రాయి పంచాయతీ శాంతినగర్‌లో పాఠశాల ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. శాంతినగరం గ్రామంలో ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు చిన్నారులు సుమారు 20 మంది ఒకటి, రెండు, తరగతులు చదువుకొంటున్నారన్నారు. వారు రోజు కిలోమీటరు దూరంలో ఉన్న కిల్లోగుడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్నారన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆంధ్రా-ఒడిశా ప్రధాన జాతీయ రహదారి మీదుగా కాలినడకన బడికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు నిత్యం ఆందోళన చెందుతున్నారని చెప్పారు. శాంతినగరం గ్రామంలో పాఠశాల మంజూరు చేయాలని ప్రభుత్వానికి ఆయన కోరారు. సద్దానందం, రాము, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చవితి మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ముంచంగిపుట్టు: గ్రామాల్లో ఏర్పాటు చేసుకొనే వినాయక మండపాలకు పోలీసుశాఖ నుంచి అనుమతి కచ్చితంగా కమిటీ సభ్యులు పొందాలని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి నిర్వహించే వినాయక మండపాలు, ఉత్సవాలకు అనుమతిని పొందాలని, fa ne-rh ut-r-a-v. net లింక్ ఓపెన్ చేసి పూర్తి సమాచారం జత పరిచి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పోలీసుశాఖ ద్వారా అన్నింటిని పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు పోలీసుశాఖ సూచనలకనుగుణంగా మండప నిర్వాహకులు పండగను జరుపుకోవాలని ఆయన తెలిపారు.

అడ్డతీగల: వినాయక విగ్రహాల ఏర్పాటుకి సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు ద్వారా అనుమతి పొందాలని అడ్డతీగల సిఐ బి.నరసింహమూర్తి తెలిపారు.అడ్డతీగల సర్కిల్ పరిధిలోని అడ్డతీగల, గంగవరం, వై.రామవరం మండలాల్లో వినాయక మండపాల, చవితి నిర్వాహకులు కమిటీలుగా ఏర్పడి సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతులు తీసుకున్న తరువాత తగిన సూచనలు, సలహాలు పాటిస్తూ వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



మృతి చెందిన పాడి గేదె

రాజవొమ్మంగి: జడ్డంగి గ్రామంలో మేతకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌కు చెందిన 11కేవీ వైరు తగిలి విద్యుదాఘాతానికి బలై శుక్రవారం మృతి చెందింది. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అందజేసిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిక్కాల చిన్న అనే రైతుకు చెందిన గేదె గ్రామ శివారులో మేతకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కిందికి వేలాడుతున్న వైరు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె మృతితో రైతు చిన్న కుటుంబం ఆర్థికంగా నష్టపోయారని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మత్తుతో జీవితాలు చిత్తు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయ్



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువత చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ చిట్టాబ్బాయ్

పాడేరు : నేటి తరం యువత మత్తు పదార్థాలను విడనాడి బంగారు భవిష్యత్ వైపు బాటలు వేసుకోవాలని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయ్ పిలుపునిచ్చారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం, ధూమపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటి పడితే కుటుంబాలు, యువత, సమాజం చిన్నాభిన్నమవుతుందన్నారు. మత్తుతో జీవితాలు చిత్తుగా మారుతాయన్నారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని స్వేచ్ఛగా గడపాలంటే గంజాయి, మద్యం జోలికి వెళ్ళొద్దన్నారు. కళాశాలలో విద్యార్థులు గ్రామాలకు వెళ్లినప్పుడు మత్తు పదార్థాల అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గౌరీశంకర్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గంజాయి వలన జరిగే పర్యావసనాలపై దత్తత గ్రామాల్లో వెళ్లి ప్రజలకు చైతన్య పరచాలన్నారు. ఏజెన్సీను డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కళాశాల ఐక్యూఎస్సీ కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, అధ్యాపకులు రమేష్‌బాబు, గణేష్, దామోదర్, భాస్కర్, నిర్మల, సుమిత్ర, జానకిరామ్, మత్స్యరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తడి దారితో అవస్థలు



కె.కోడాపల్లి గ్రామ సమీపంలో బురదలో కూరుకుపోయిన ఆయిల్ ట్యాంకర్

జి.మాడుగుల: పాడేరు రోడ్డు మార్గంలో చినుకుపడితే చిత్తడిగా మారుతుంది. ఎన్‌హెచ్-516 ఈ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ రోడ్డు పనుల్లో గతంలో తారురోడ్డును తొలగించి కొత్తగా హైవే రోడ్డు పనులు చేసు క్రమంలో రోడ్డు బురదరోడ్డుగా మారుతుంది. విశాఖపట్నం నుంచి జి.మాడుగుల వస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఈ రోడ్డు మార్గంలో శుక్రవారం కె.కోడాపల్లి వద్ద బురదలో కూరుకుపోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు మరింత బురదమయంగా మారింది. ఈ రోడ్డు ప్రయాణమంటే వాహనదారులు భయపడాల్సి వస్తుంది. పాడేరు మార్గంలో ద్విచక్రవాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు.హైవే ఆథారిటీ కనీస చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని వాహనచోదకులు చెబుతున్నారు. చినుకుపడితే చిత్తడిగా మారి ఈ రోడ్డులో ప్రయాణించటానికి నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహన ప్రమాదాల నివారణకు, వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై ర్యాలీ

మాడుగుల రూరల్ : హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా వీటిని ప్రారదోలవచ్చునని, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధి ఉద్దిప పేర్కొన్నారు. చీడికాడ మండలం బైలపూడిలో కార్యక్రమంపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చేపట్టామన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

అరకులోయ రూరల్: మండల కేంద్రం తహసీల్దార్ కార్యలయం వద్ద శుక్రవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిబాబు అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రోజులు తరబడి కాలం గడుపుతుందని చెప్పారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. లేని పక్షన ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు దేముడు, విజయ్, రవి, నారాయణ, చంద్రశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నేత్రదానంపై అవగాహన



కిలగాడలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మొర్రిగుడలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యధికారి కుమార్‌రత్న తదితరులు

డుంబ్రిగుడ: మండలంలోని మొర్రిగుడ గ్రామంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా విద్యార్థులచే నేత్రదానంపై అవగాహన ర్యాలీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా కిల్లోగుడ పీహెచ్‌సీ వైద్యాధికారి కె.కుమార్‌రత్న మాట్లాడుతూ నేత్రదానం అనేది అన్ని దానాల్లో కల్ల ప్రధానమైనదన్నారు. కుటుంబీకుల్లో ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి యొక్క నేత్రలను ఇతరులకు దానం చేస్తే మరోకరికి చూపు ఇచ్చిన వారమవుతారన్నారు. ఆప్తలామిక్ అధికారి పి.వి.కె.అప్పారావు, హెచ్.వి. జానకమ్మ, హెచ్ఎం రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: నేత్రదానం చేయడంపై ప్రజల్లో చైతన్యం రావాలని కిలగాడ వైద్యాధికారి ఎస్.రమేష్ అన్నారు.మండలంలో గల కిలగాడ గ్రామంలో శుక్రవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కేజీబీవీ విద్యార్థులు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ కేజీబీవీ పాఠశాల నుంచి పలు వీధుల మీదుగా జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ మరణించిన తర్వాత నేత్రదానం చేయడంతో కంటిచూపు కావాల్సిన ఒకరి జీవితాన్ని చూపించిన వారమవుతాయన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 8వ తేది వరకు 39వ నేత్ర దాన పక్షోత్సవాలు జరుగుతున్నాయని, కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం, కిలగాడ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.